RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 294 | బుధవారం 08 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ. | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram, Guntur, Nellor, Ongole, kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది

బెంగాల్ అభివృద్ధి, చొరబాటుదారులను తరిమికొట్టడం

బీజేపీతోనే సాధ్యమన్న అమిత్ షా

కాంగ్రెస్ రెడ్ కార్పెట్ వేసి చొరబాటుదారులకు ప్రవేశం కల్పిస్తోందని ఆరోపణ

రాహుల్ గాంధీ నిరసనకారులను కూడా ప్రశంసిస్తారని విమర్శ



2

## ఏపీకి పెట్టుబడుల ప్రవాహం

### రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్

రూ.39,436 కోట్ల విలువైన 31 కొత్త ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 1.11 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు

రాయలసీమను సౌర విద్యుత్ కేంద్రంగా మార్చాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

పారిశ్రామిక యూనిట్లలో కఠిన భద్రతా ప్రమాణాలు పాటించాలని స్పష్టమైన ఆదేశాలు

అమరావతి క్వాంటం వ్యాలీలో మూడు సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్



2

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక ప్రగతి పథంలో పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో వివిధ రంగాల్లో భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ, రూ.39,436.84 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

## మా రెడ్ లైన్స్ దాటొద్దు...

### ట్రంప్ హెచ్చరికలకు ఘాటుగా బదులిచ్చిన ఇరాన్

వెనక్కి తగ్గేది లేదంటూ ఇరాన్ తీవ్ర హెచ్చరిక

ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పెరిగిన ఉద్రిక్తతలు

ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై దాడులు చేశామని ప్రకటన

ప్రాంతీయ ఆయిల్, గ్యాస్ కేంద్రాలను ధ్వంసం చేస్తామని బెదిరింపు



2

## 200 యూట్యూబ్ చానళ్లను బీఆర్ఎస్ కొనుగోలు చేసింది

-: జూపల్లి కృష్ణారావు

-యూట్యూబ్ చానళ్లతో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్న జూపల్లి

-బీఆర్ఎస్ ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు దీటుగా ఎదుర్కోవాలని పిలుపు

-పార్టీ కోసం ప్రతి కార్యకర్త రోజుకు గంట సమయం కేటాయించాలన్న జూపల్లి



అక్రమంగా గడించిన వేల కోట్ల రూపాయలతో బీఆర్ఎస్ పార్టీ ఏకంగా 200 యూట్యూబ్ ఛానెళ్లను కొనుగోలు చేసి, ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. సోషల్ మీడియా, యూట్యూబ్ వేదికగా బీఆర్ఎస్ బురదజల్లుతోందని, వీటిని కాంగ్రెస్ కార్యకర్తలు దీటుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కేవలం ఇంట్లో కూర్చుంటే అధికారం రాదని, 'మంత్రాలకు చింతకాయలు రాలవు' అనే నిజాన్ని గుర్తించి ఫీల్డ్‌లోకి వెళ్లి పని చేయాలని సూచించారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు, రాష్ట్రంలో పార్టీని నిలబెట్టేందుకు ప్రతి కార్యకర్త రోజుకు ఒక గంట సమయం కేటాయించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం

# తెలంగాణదే



మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను: ρ

పినరయి విజయన్ కు రేవంత్ రెడ్డి కౌంటర్

కేరళ అసెంబ్లీ ఎన్నికలు

కేరళ సీఎం విజయన్, తెలంగాణ రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం

తాజాగా విజయన్ లేఖకు బదులిచ్చిన రేవంత్ రెడ్డి

పాత నీతి ఆయోగ్ లెక్కలతో తెలంగాణను అంచనా వేయొద్దని హితవు

2

తెలంగాణ, కేరళ రాష్ట్రాల మధ్య అభివృద్ధిపై మొదలైన మాటల యుద్ధం మరింత ముదిరింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఘాటైన పదజాలంతో, స్పష్టమైన గణాంకాలతో బదులిస్తూ ఒక బహిరంగ లేఖ రాశారు. తాను గౌరవప్రదంగా విమర్శలు చేసినప్పటికీ, విజయన్ మాత్రం అమర్యాదకరమైన భాషను ఉపయోగించారని రేవంత్ ఆక్షేపించారు. "మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను" అంటూ చురక అంటించిన ఆయన, మీరు మా రాష్ట్రానికి వచ్చినప్పుడు అతిథికి ఇవ్వాల్సిన పూర్తి గౌరవం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు, ఇదే నా చివరి స్పందన అంటూ రేవంత్ రెడ్డి తన లేఖను ఎక్స్ లో పంచుకున్నారు.

**పాత లెక్కలు కాదు... కొత్తవి చూడండి**

తెలంగాణ ప్రస్తుత పనితీరుపై తీర్పు ఇవ్వడానికి పినరయి విజయన్ 2023-24 నాటి నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచీని ఉటంకించడంపై రేవంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సూచీ పదేళ్ల బీఆర్ఎస్-బీజేపీ పాలన చివరి రోజులను ప్రతిబింబిస్తుందని, 28 నెలల క్రితం 2023 డిసెంబరులో ఆ పాలన ముగిసిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వ పనితీరును కొత్త గణాంకాలతో అంచనా వేయాలని ఆయన సవాలు విసిరారు.

## ఏపీ అగ్నిమాపక శాఖకు కొత్త రూపు...

### ఆధునిక వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు

అగ్నిమాపక శాఖ ఆధునికీకరణకు ప్రభుత్వం శ్రీకారం

రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, పరికరాలను

ప్రారంభించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో పెరుగుతున్న హై-రైజ్ భవనాలకు అనుగుణంగా

ఆధునికీకరణ జరగాలన్న సీఎం

ప్రజల ప్రాణాలను కాపాడటమే

తొలి ప్రాధాన్యమని అధికారులకు స్పష్టం

మొత్తం రూ.252.93 కోట్లతో

శాఖను బలోపేతం చేసేందుకు ప్రణాళిక

2



## ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం

కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎంద

పగటి కలలు కంటున్నారన్న హరీశ్ రావు

రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారని ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా

రాదన్న హరీశ్ రావు

2



RNI No Tel/2012/4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
బుధవారం 08 ఏప్రిల్ 2026

# ఎమ్మెల్యే, ఎంపీ వాహన స్టిక్కర్ల దుర్వినియోగం...?

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ ఎమ్మెల్యే, ఎంపీ వాహన స్టిక్కర్లను సాధారణంగా రాష్ట్ర శాసనసభలు లేదా పార్లమెంట్ ప్రోటోకాల్ విభాగాలు జారీ చేస్తాయి.

తెలంగాణ శాసనసభ్యులకు వారి అధికారిక, వ్యక్తిగత వాహనాల కోసం ఏటా సాధారణంగా మూడు ట్యాంపర్-ప్రూఫ్ స్టిక్కర్లను జారీ చేస్తారు. ఇతర ప్రాంతాలు లేదా నిర్దిష్ట నిబంధనలు దీనిని గరిష్టంగా రెండు స్టిక్కర్లకు పరిమితం చేయవచ్చు, వీటిని సాధారణంగా అధికారిక ప్రాంగణాలలో ఉపయోగించడానికి ఇస్తారు.
తెలంగాణలో. శాసనసభ్యులకు ఏటా మూడు సెక్యూరిటీ కోడ్‌తో కూడిన, ట్యాంపర్ ప్రూఫ్ స్టిక్కర్లను జారీ చేస్తారు.

**ఇతర నిబంధనలు:**

దుర్వినియోగాన్ని తగ్గించడానికి కొన్ని అధికార పరిధులు దీనిని గరిష్టంగా రెండు స్టిక్కర్లకు పరిమితం చేశాయి.

**వినియోగ నియమాలు**

స్టిక్కర్లు నిర్దేశిత, రిజిస్టర్ చేయబడిన వాహనం కోసం మరియు ప్రభుత్వ ప్రాంగణాల్లోకి ప్రవేశం కోసం మాత్రమే ఉద్దేశించబడ్డాయి; ప్రత్యేక ట్రాఫిక్ సౌకర్యాల కోసం కాదు.

**దుర్వినియోగం:**

ఈ స్టిక్కర్లను దుర్వినియోగం చేయడం (ఉదాహరణకు, హైదరాబాద్‌లో) పోలీసుల ఉక్కు చర్యలకు వాటిని తొలగించడానికి దారితీసింది విధితమే...!

ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇచ్చే వీఐపీ స్టిక్కర్లు వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాయి. కీలక కేసుల్లో ఈ స్టిక్కర్లు వెలుగుచూడటం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంలనంగా మారింది. ఇటీవల ఓ ప్రమాదం కేసులో కారుపై నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే పేరున్న స్టిక్కర్ వివాదాస్పదంగా మారింది. దానిపై పెద్ద దుమారమే చెలరేగింది. తాజాగా క్యాసినో వ్యవహారంలో ఏకంగా మంత్రి మల్లారెడ్డికి ఇచ్చిన స్టిక్కర్ సంచలనంగా మారింది. దీంతో ఈ స్టిక్కర్లపై జోరుగా చర్చ జరుగుతోంది.
పార్లమెంట్ స్థాయి లో ఎంపీ, రాష్ట్ర స్థాయిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏటా వీఐపీ స్టిక్కర్లు ఇస్తారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అయితే.. ఒక్కో సభ్యుడికి మూడేసి స్టిక్కర్లు అందజేస్తారు. ఏదైనా కారణంతో.. ఆ స్టిక్కర్లు పాడైతే.. వాటి స్థానంలో కొత్తవి అందజేస్తారు. ఈ స్టిక్కర్ల కారణంగా.. సభ్యులకు గుర్తింపుతో పాటు.. టోల్ గేట్ల దగ్గర సమయం వృథా కాకుండా, డబ్బులు చెల్లించకుండా వేళ్లే వీలు ఉంటుంది. ఏ చోటుకు వెళ్లినా గుర్తించే అవకాశం ఉంటుంది.అయితే.. ఇటీవల ఈ స్టిక్కర్లు ఉన్న వాహనాలు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. స్టిక్కర్లు ఉన్న వాహనాలు ప్రమాదాలకు కారణమవడం, వాటిపై ఆరాతీస్తే.. అసలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సంబంధం లేదని తేలడంతో.. అధికారులకు తలనొప్పిగా మారుతోంది. ఇటీవల జూబ్లిహిల్స్ ప్రాంతంలో ఎమ్మెల్యే స్టిక్కర్ ఉన్న వాహనం ఓ పాపను ఢీకొట్టింది. ఆ వాహనంపై ఎమ్మెల్యే స్టిక్కర్ ఉండటంతో.. మొదట ఆలోచించి.. ఆ తర్వాత కేసు నమోదు చేశారు ఘటనపై రాజకీయంగా పెద్ద వివాదమే జరిగింది. దీంతో పోలీసులు సీరియస్ ఫోకస్ పెట్టి దర్యాప్తు చేయగా అసలు విషయం బయటపడింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే పేరుతో ఆ స్టిక్కర్ ఉందని ప్రచారం జరిగింది. కానీ.. ప్రమాదానికి కారణమైన వాహనం ఆయనది కాదని తేలింది. దీంతో ఆ స్టిక్కర్ దుర్వినియోగం అయినట్టు గుర్తించారు. ఎంతో విలువైన వీఐపీ స్టిక్కర్లు ఇంత ఈజీగా దుర్వినియోగం కావడం విమర్శలకు దారితీసింది. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో క్యాసినో వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంలో నిందితుడు మాధవరెడ్డి కారుపై మంత్రి మల్లారెడ్డి స్టిక్కర్ ఉన్నట్లు గుర్తించారు. గత మార్చి వరకు దీన్ని వినియోగించేలా ఇచ్చారు. కానీ.. అది ఇప్పటికీ కారుపై ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ప్రతీ సంవత్సరంరాష్ట్ర బడ్జెట్ పెట్టిన తర్వాత ఏప్రిల్ ఒకటో తారీఖున ఏడాది కాలపరిమితితో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వం ఈ స్టిక్కర్లను పంపిణీ చేస్తోంది. కానీ.. అవి ఏ వాహనాలకు వినియోగిస్తున్నారో మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.
ఏ హోదాను పొడ చూపే స్టిక్కర్స్ వాహన యజమానులు వాడవాద్దని చట్టం చెబుతుంది.

# ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకొని ఇల్లు నిర్మించుకోవాలి : సర్పంచ్ నవీన్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్, మహేశ్వరం ప్రతినిధి దూసకంటి ప్రభాకర్, మహేశ్వరం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొందకుండా నూతనముగా గృహ నిర్మాణం చేపడుతున్న గృహ నిర్మాణ యజమానులకు గ్రామ పంచాయతీ కార్యాలయము మహేశ్వరం నుండి అనుమతులు తీసుకొని నిర్మాణములు చేపట్టాలని తెలుపుతూ నోటీసు జారీ చేసి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేయాలని సూచనలు చేసి, మార్కింగ్ చేసిన తర్వాత కూడా సెట్ బ్యాక్ చేయకుండా గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొందకుండానే నూతన గృహ నిర్మాణాలు చేపడుతున్న వారి యొక్క గృహ నిర్మాణాలను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ పాలక వర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి సుజాత కలిసి అక్రమ గృహ నిర్మాణాలను జేసీబీ ద్వారా కూల్చివేయడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలో ఎవరైన నూతన గృహ నిర్మాణాలు చేపట్టదలచిన వారు తప్పకుండ గ్రామ పంచాయతీ అనుమతి పొంది, గ్రామ పంచాయతీ కార్యాలయము ద్వారా సూచించిన కొలతల ప్రకారం రోడ్డు నుండి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేపట్టవలసిందిగా గ్రామ ప్రజలకు తెలియజేశారు,ఈ సూచనలు పాటించని గృహ యజమానులపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జొరల రమేశ్, వార్డు మెంబర్స్ తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి,కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా,



జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి మరియు ,భవన కార్మిక సంఘం మండల అధ్యక్షులు జోరల శ్రీశైలం, మహేశ్వరం గ్రామ భవన కార్మిక సంఘం అధ్యక్షులు పెయ్యాల రవి, ఉపాధ్యక్షులు ఖానపురం రాజు,సలేకుల పర్వతాలు,భవన కార్మిక సంఘం కార్యదర్శి స్వర్ణగంటి కన్నయ్య ,ఖానపురం చెన్నయ్య,కటికల శంకర్, ఆశనగారినరసింహ,పంచాయతీ కార్యదర్శి సుజాత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిమహాలక్ష్మి రైస్ మిల్ నుండి వెలువడుతున్న పొగ కాలుష్యం

**- ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రైస్ మిల్ యాజమాన్యం**


**- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వ అధికారులు- పొగతో ముసురుతున్న గ్రామాలు**



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ : మహేశ్వరం ప్రతినిధి దూసకంటి ప్రభాకర్, మహేశ్వరం మండలం కోళ్లపడకల్, గాంధీ నగర్ తండా, దిల్వార్ గూడ గ్రామాల సరిహద్దులో ఉన్న సాయిమహాలక్ష్మి రైస్ మిల్ నుండి వెలువడుతున్న దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాలు కాలుష్యంతో నిండిపోతున్నాయి, రైస్ మిల్‌లోని బాయిలర్ నుంచి నిరంతరం వెలువడుతున్న పొగ గ్రామాలపై కమ్ముకొని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందిఆరోగ్య సమస్యల పెరుగుదల కాలుష్య ప్రభావంతో గ్రామాల్లో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, కళ్ల మంట, చర్మ సమస్యలుఎక్కువవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.
రైస్ మిల్ నుండి వచ్చే పొగ సమీపంలోని పంట పొలాలపై పడుతూ పంటలను దెబ్బతీస్తోంది, పచ్చని పంటలు ఎండిపోతూ రైతులకు నష్టంకలుగుతోందని రైతులు వాపోతున్నారు, దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఏర్పడింది.

**చర్యలు తీసుకోని అధికారులు**

ఇంతటి సమస్య ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ప్రజల ప్రాణాలు పోతున్నాపట్టించుకోకపోవడం బాధాకరమని వారు అంటున్నారు,పర్యావరణ పరిరక్షణ చట్టాలు, గాలి కాలుష్య నియంత్రణ నిబంధనలు (ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ యాక్ట్ ) ప్రకారం పరిశ్రమలు కాలుష్య నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి, ఈ నిబంధనలు ఉల్లంఘించిన రైస్ మిల్‌పై కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ )అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి,



అవసరమైతే రైస్ మిల్‌ను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు,

**ధర్నా హెచ్చరిక**

తక్షణ చర్యలు తీసుకోకపోతే రైస్ మిల్ ముందు భారీ స్థాయిలో ధర్నా చేపడతామని మూడు గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

# రాజేంద్రనగర్ లో అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏసీబీ అధికారులు దాడులు

**హైదరాబాద్ ఎస్టేట్ సబ్ ఎడిటర్ అశోక్**



లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ అసోసియేట్ డీన్ గోవర్ధన్‌గోవర్ధన్ ను విచారిస్తున్న ఏసీబీ అధికారులు. 1 లక్ష రూపాయలు తీసుకుంటూ పట్టుబడ్డ గోవర్ధన్. ఎల్బీనగర్ లోని తన ఇంట్లో కొనసాగుతున్న సోదాలు.. బయటపడుతున్న ఆస్తులను చూసి ఆశ్చర్య పడుతున్న ఏ సి బి అధికారులు

# తెలంగాణ ఉద్యోగ ఐక్య కార్యాచరణ సమితి విస్తృత కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, టిజిఈజెఏసి రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి)

**సికింద్రాబాద్, ప్రతినిధి హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్**



తెలంగాణ ఉద్యోగ ఐక్య కార్యాచరణ సమితి విస్తృత కార్యవర్గ సమావేశం రెవెన్యూ భవన్, మూసారాంబాగ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షినర్ లు ఆరిగోసలు పడుతున్నారనీ వెంటనే పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు, 317 బాధితులుకు మీరు ఇచ్చిన హామీ ప్రకారమే వారి సొంత జిల్లాలకు బదిలీ చెయ్యాలి అదే విధంగా సిపిఎస్ ఉద్యోగుల గత డీఏలకు సంబంధించిన ఏరియర్స్ విడతల వారిగా ప్రకటించిన బిల్లులు ఈ కుబేర్ లోకి చేరుతున్నాయి కానీ తక్కువ మొత్తాలు కూడా విడుదల కాలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ జేఏసి ఇచ్చిన కార్యక్రమానికి సంఘం తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని తెలిపారు. తేది: 17/04/2026, నాడు తెలంగాణ రాష్ట్రం మొత్తంలో అన్ని పాఠశాలల్లో, ప్రభుత్వ ఆఫిస్ లలో లంచ్ ఔర్ డెమాన్స్ట్రేషన్ నిర్వహించటం అదే విధంగా తేది: 05/05/2026 నాడు అన్ని జిల్లా కేంద్రాలలో నిరహార దీక్షలు నిర్వహించటం మొదలగు కార్యక్రమాలకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరపున పై కార్యక్రమాలలో పాల్గోని విజయవంతం చేయాలని కోరడమైనది.

# అదిరే.. అదిరే..

## వేడుకగా అవంతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వార్షికోత్సవం





హైదరాబాద్, ఏప్రిల్ 06: బర్కత్ పుర లోని అవంతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. 'తరంగ్ 2కె26' పేరుతో నిర్వహించిన వేడుకల్లో ఆట పాటలతో విద్యార్థులు తమదైన శైలిలో స్టెప్పులు వేసి ఆకట్టుకున్నారు. వెస్ట్రన్, క్లాసిక్ డాన్స్ ల తో అదరగొట్టారు. విద్యార్థులు తమ విద్యా నైపుణ్యాలతో పాటు కళాత్మక, సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించడానికి ఈ వేడుక ఒక చక్కని వేదికగా నిలిచింది. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని, దానికి భయపడాలిసన అవసరం లేదని ధైర్యం చెప్పారు. విద్యార్థులు సమాజంలో సమస్యలకు పరిష్కారాలు చూపేలా వినూత్న ఆలోచనలు చేయాలని, తల్లిదండులను, గురువులను ఎల్లప్పుడు గౌరవించాలని హితవు పలికారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, వై.రాజశేఖర్, అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాస్ రావు, ఎం.జ్ఞానేశ్వరి, డాక్టర్ ఎం.ప్రియాంక, ఐ. శ్రావణకుమార్, ఎంవిఎస్ఎస్ సందీప్, డాక్టర్ జయప్రద, డాక్టర్ ఎం.రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER · తెలుగు దిన పత్రిక · hyderabadestate.co.in
బుధవారం 08 ఏప్రిల్ 2026

# వడదెబ్బ నివారణకు ప్రజలకు అవగాహన కల్పించండి:

## - తెనాలి జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ.

బాపట్ల జిల

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నాడు నందులపేట పట్టణ ఆరోగ్యకేంద్రంనందు ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానకి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఆశడే అజెండా గురుంచి చర్చించడం జరిగినది. ముఖ్యం గా మాతృ సంరక్షణ మీద తీసుకోవలిసిన చర్యల గురించి 15 ..16 తేదీలలో జరిగే ఎన్ క్వాస్ విజయవంతం చేయటానికి తీసుకోవలిసిన చర్యలు గురించి చ్చరించటం జరిగింది. వేసవి కాలం లో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రతలు ఓర్ ఎస్ ద్రావణం తీసుకోవలసిన విధానం గురించి స్టాఫ్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో వైద్యాధికారిణి డాక్టర్ సయ్యద్ ఆసియాజమీల్, సమాజఆరోగ్య అధికారి ఆళ్లగడ్డ వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ సహాయమలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంత ఉమాకాంత్, పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత, ఏఎన్ఎంలు చెన్ను చంద్రమ్మ, జాగర్లమూడి నాగేశ్వరమ్మ ,హరికృష్ణ, రాము ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.



# భట్టిప్రోలులో పి జి ఆర్ ఎస్ కు 75 అర్జీలు

## --జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట

బాపట్ల జిల్లా రేపల్లె ప్రతినిధిమండల కేంద్రమైన భట్టిప్రోలు లో మంగళవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 75 అర్జీలు అందినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట అన్నారు.ప్రజల వద్దకు పరిపాలనను తీసుకువెళ్లాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశం అన్నారు.ఈ నేపథ్యంలో

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిస్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం వేమూరు నియోజకవర్గం పరిధిలోని భట్టిప్రోలు మండల కేంద్రం యం పి డి ఓ కార్యాలయం నందు యం పి డి ఓ,డి యల్ డి ఓ లతో కలసి నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారులు చెప్పే సమస్యలను వింటూ వారి నుంచి అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జె సి మాట్లాడుతూ ప్రజల వద్దకు పరిపాలనను తీసుకువెళ్లే నేపధ్యంలో భట్టిప్రోలు మండల కేంద్రం యం పి డి ఓ కార్యాలయము నందు అన్ని శాఖల జిల్లా అధికారులు మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు జిల్లాలోని దూర ప్రాంతాల మండలాల కు చెందిన అర్జీదారులు సమస్యల అర్జీలను అందజేయుటకు చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి,మండల కేంద్రంలో ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక నిర్వహించి అర్జీదారుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

భట్టిప్రోలు మండల కేంద్రం యం పి డి ఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 75 వివిధ రకాల సమస్యల అర్జీలు రావడం జరిగిందని వీటిని అన్నిటిని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యటించి,పరిశీలించి ఒక నెల లోగా పరిష్కారం చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని జెసి తెలిపారు.

వేసవికాలంలో మండలంలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలను తీసుకోవాలని



సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజలు ప్రభుత్వ సేవలకు సంబంధించి మీ గ్రామ పరిధిలో ఉన్న సచివాలయంలో చలానా చెల్లించి రెవెన్యూ సమస్యలకు సంబంధించి పరిష్కారం చేసుకోవచ్చునని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ.జమీర్ బాషా, జిల్లా ల్యాండ్ సర్వే యర్ ఏ డి.సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల,యం పి డి ఓ.. ఎస్.వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు

తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడిని ఖండించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### -అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకు మీడియాపై దాడి

### -రౌడీ మూకలతో కలిసి మాజీ మంత్రులు మీడియా సంస్థలపైకి వెళ్లడం ఆ పార్టీ విష సంస్కృతికి నిదర్శనం : ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,

-లి హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి యత్నాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, రౌడీలు దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడిగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. సొంతగా మీడియా సంస్థలను నడుపుతూ... మీడియాను అడ్డుపెట్టుకుని అనైతిక చర్యలకు పాల్పడుతోన్న వైసీపీ... తమను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతిపై ఆరోపణలు, దూషణలు చేయడం అసంబద్ధం అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా నిబ్బరంగా నిలిచాయి తప్ప భయపడలేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయంపైకి వెళ్లడం వైసీపీ రౌడీ సంస్కృతికి నిదర్శం అని వ్యాఖ్యానించారు. ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులకు, దాడులకు, ఒత్తిళ్లకు భయపడకుండా పత్రికను, ఛానెల్‌ను నడుపుతున్నారన్నారు. దాడులు, నిరసనలు, బెదిరింపులతో మీడియాను భయపెట్టాలనే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అధికారంలో ఉండగా మహిళల పట్ల, సొంత కుటుంబ సభ్యుల పట్ల వైసీపీ నాయకులు, ఆ పార్టీ అధ్యక్షుడు వ్యవహరించిన



తీరును మహిళా సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. రాజధానిపై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక దాడులు, నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు ..

# బాపట్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## --- మంత్రి లోకేష్ భరోసాతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ హర్షం

బాపట్ల జిల్లా

బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయటంలో జరుగుతున్న కృషి ప్రశంసనీయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు,బౌడా చైర్మన్, బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బాపట్ల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయటంతో పాటు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని నారా లోకేష్ సూచన చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి జరుగుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. ఇదే విధమైన ఒరవడితో పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచన చేశారు. పర్యాటక రంగాన అభివృద్ధి చెందుతున్న సూర్యలంక లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మంత్రి లోకేష్ కు వివరించారు. రాష్ట్రంలోనే ఒక అందమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి జరగాలని వెల్లడించారు. దీనికి అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని వెల్లడించారు. బాపట్ల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వివరించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రి లోకేష్ కు విన్నవించారు. పార్టీ నాయకత్వాన్ని బలపరచడం ఎంత ముఖ్యమో,అభివృద్ధి కార్యక్రమాలు కూడా అంతే స్థాయిలో జరగాల్సిన అవసరాన్ని గుర్తించి ఆ దిశగా పనిచేయాలని లోకేష్ అన్నారు. పార్టీ నాయకులు సమన్వయంతో, సమిష్టిగా పార్టీ కేడర్ ను బలోపేతం చేయాలని అన్నారు. బాపట్ల నియోజకవర్గంలో




జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల తీరును మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ మంత్రి లోకేష్ ను కలసి బాపట్ల నియోజకవర్గ సమస్యలపై, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరించడం జరిగిందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారని నరేంద్ర వర్మ చెప్పారు.



# ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ శాసనసభ్యులు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు

రేపల్లె

బాపట్ల జిల్లా,వేమూరు నియోజకవర్గం,భట్టిప్రోలు మండలం,సూరేపల్లె గ్రామానికి ఈ నెల 9 న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాక సందర్భంగా మంగళవారం వేమూరు నియోజకవర్గం శాసన సభ్యులు నక్క ఆనంద బాబు, ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయ కర్త పి.వెంకటేశ్వర్లు, జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్, తో కలసి భట్టిప్రోలు మండలం పరిధిలో ముఖ్యమంత్రి చేరుకొనే హెలీప్యాడ్, ప్రజా వేదిక, కార్యకర్తల సమావేశం ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,

జిల్లా కలెక్టర్ వెంట బాపట్ల, రేపల్లె, చీరాల ఆర్డీఓలు పి.గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు, బి.శ్రీదేవి, ఆర్ & బి,డి ఈ లు అరుణ,నళిని,వివిధ శాఖల జిల్లా అధికారులు, డి ఎస్పీ ఏ.శ్రీనివాసరావు, సి ఐ ఆంజనేయులు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# అబద్ధాలు దౌర్జన్యాలే ఆ పార్టీ డిఎన్ఏ - మంత్రి సత్యప్రసాద్

రేపల్లె



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ శ్రేణుల దాడులను రెవెన్యూ మంత్రి అన గాని సత్యప్రసాద్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడులు దౌర్జన్యాలు అబద్ధాలు ఆడడం వైసిపి నేతల డీఎన్ఏ లోనే ఉందని మండిపడ్డారు నిజాన్ని నిర్భయంగా ప్రశ్నించే మీడియా అభ్యంతును నొక్కిందుకే ఇటువంటి భౌతిక దాడులకు తెగబడుతున్నారని ఆయన విమర్శించారు పాలనలో చేసిన రాజధాలకు ప్రతిఫలంగానే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని గుర్తు చేశారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ప్రజలు మరింత బుద్ధి చెబుతారని మీడియాపై దాడులు చేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మంత్రి అన గాని స్పష్టం చేశారు

# 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామ ధార్మిక సమితి సమావేశాలు నిర్వహించుకోవాలి



రేపల్లె

సమరసత సేవా ఫౌండేషన్ మండల సమావేశం బాపట్ల లో జరిగింది ఈ సందర్భంగా జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని అన్నారు. ఏప్రిల్ 11వ తేదీ రెండవ శనివారం సత్సంగం ,13, 25 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు. 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామ ధార్మిక సమితి సమావేశాలు నిర్వహించుకోవాలని, మహిళలు దేవాలయాలలో వారం వారం భజనలు నిర్వహించాలని బాలవికాస్ శిక్షణ తరగతులు నిర్వహించుకుని వార్షికోత్సవాలు నిర్వహించుకోవడానికి సన్నాహాలు చేసుకోవాలని తెలియజేశారువసంత నవరాత్రులు ఘనంగా నిర్వహించిన వారికి, ధర్మనిధి సేకరణలో పాలుపంచుకున్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ సంబంధాల ప్రముఖ్ బొలగాని వెంకటేశ్వర్లు ఖండ్ కన్వీనర్ చిల్లా సత్యనారాయణ పట్టణ మహిళా కన్వీనర్ కొట్రా పద్మ,కాటూరి భవానీ ,సుజాత,గౌరి, ధర్మ విస్తారక్ మోదడుగు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు మెరుగైన విద్యుత్తు సరఫరా అందించాలి

### కోరుతూ విద్యుత్ శాఖ ఏఈ కి రైతులు వినతిపత్రం అందజేత

రేపల్లె



రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయవలసిందిగా కోరుతూ రేపల్లె రూరల్ మండలం అడవి పాలెం గ్రామానికి చెందిన పలువురు రైతులు రేపల్లె బాపట్ల తెనాలి ఏరియా ల విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ద్వారా సమస్యను విన్నవించారు అంతేకాకుండా గ్రామంలోని రొయ్యల చెరువుల వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలువ వైపునకు ఒంగిపోయి ఏ సమయములోనైనా కాలువలో పడిపోయే స్థితిలో ఉన్నాయని రైతులు పేర్కొన్నారు వెంటనే సురక్షితమైన ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు మంది రైతులకు కరెంటు సబ్సిడీ రావడంలేదని సబ్సిడీ కూడా ఇప్పించాలని వారు విద్యుత్ శాఖ అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు పిన్ని సాంబశివరావు గ్రామ రైతులు నాంచారయ్య రామారావు వెంకటరత్నం యతేంద్ర జనార్దన్ రావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రేపల్లెలో నీటి సంరక్షణ పై చైతన్యం టిడిపి నాయకుడు శివప్రసాద్

రేపల్లె ం



సాగునీటి సంఘాల సమర్థత పనితీరుతోనే సక్రమ నీటి వినియోగం సాధ్యమవుతుందని మంత్రి సోదరుడు టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు రేపల్లెలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజులు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు భూగర్భ జలాల పునరుద్ధరణ నీటి సంరక్షణ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు కార్యక్రమంలో సాగునీటి సంఘాల చైర్మన్ పి మురళీధర్ రావు జనసేన రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎం భాస్కరరావు సాగునీటి సంఘాల అధ్యక్షులు రైతులు పాల్గొన్నారు